# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి :02 సంచిక :68 బుధవారం 03-12-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## వ్యవసాయంలో దూసుకెళ్తున్న తెలంగాణ..



### - వ్యవసాయంలో దూసుకెళ్తున్న తెలంగాణ
### - వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో సరికొత్త రికార్డ్
### - పంజాబ్‌ను దాటేసింది!

తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది. పంటల దిగుబడి పెంచి రైతులకు లాభం చేకూర్చేలా విధానాలు అమలు చేస్తోంది. ఫలితంగా వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. అంతేకాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం వాటా గణనీయంగా పెరిగింది. దాంతోపాటు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు.. వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. తెలంగాణలో పంటల దిగుబడి పెంచేలా, రైతులకు లాభం చేకూర్చే విధానాలు అవలంభిస్తోంది ప్రభుత్వం. ఆ మేరకు ఫలితాలు కూడా సాధిస్తోంది. తాజాగా సరికొత్త రికార్డు నెలకొల్పింది తెలంగాణ. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో పంజాబ్ రాష్ట్రాన్ని దాటేసింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువలో (జి స్ వ్ ఆ) వ్యవసాయం వాటా 6.7 శాతం పెరిగినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. అంటే, రూ. 1,00,004 కోట్లుగా ఉన్న వ్యవసా-యం వాటా. 1,06,708కు చేరిందని తెలుస్తోంది. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలతో.. రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. రైతుల ఆర్థికంగా నిలదొక్కుకునేలా ఈ ప్రోత్సాహకాలు తోడ్పాటు అందిస్తున్నాయి. కాగా, పత్తి సాగు విస్తీర్ణం ఇంచుమించుగా రెండేండ్లు ఒకే తీరుగా ఉన్నా.. గతేడాదితో పోలిస్తే 26.35 లక్షల టన్నుల నుంచి ఈ ఏడాది 3.89 లక్షల టన్నులు పెరిగి 30.24 లక్షల టన్నులకు చేరింది. కాగా, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి రెండేళ్లు వ్యవసాయంపై దృష్టి సారించింది. అందులో భాగంగా రుణమాఫీ కోసం రూ. 20,616 కోట్లు, విద్యుత్ సబ్సిడీల కింద రూ. 10,444 కోట్లతో పాటు రూ. 54280 కోట్లతో వివిధ పథకాలను అమలు చేసింది. ఫలితంగా దేశంలోనే వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ మొదటి స్థానాన్ని సాధించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. వరి, పత్తి పంటలు మాత్రమే కాకుండా ఆయిల్ పామ్ సాగును (ఆయిల్ పామ్ చుల్తివతిఒన్) కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగా రైతులకు అనేక రాయితీలు (డిస్కౌంట్స్) ఇస్తోంది. రాయితీపై ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను రూ. 20 కే ఇస్తోంది. ఎకరాకు దాదాపు 57 మొక్కలు నాటుకోవచ్చు. అంతేకాకుండా మొక్కలకు నీరు అందించడానికి డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై కూడా ప్రభుత్వం భారీగా రాయితీలు అందిస్తోంది. ఇక ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన రైతులకు 100 శాతం రాయితీ ఇస్తున్నారు. ఇక బీసీ రైతులకు 90 శాతం, మిగిలిన రైతులు.. 80 శాతం రాయితీతో ఈ పరికరాలను కొనుగోలు చేసే అవకాశం ఉంది.

## గుడిబండ సర్పంచ్ అభ్యర్థిగా మందుల నాగయ్య నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మందుల నాగయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గుడిబండ గ్రామములో ర్యాలీ నిర్వహించి గుడిబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ గుడిబండ గ్రామ ప్రజలు మందుల నాగయ్య ను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్. ప్రసాద్ రెడ్డి, తుమాటి వరప్రసాదరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ఎరగాని లక్ష్మయ్య, కుక్కల సైదులు, సోంబంగు శ్రీను, మాదాసు నాగరాజు, దానియేలు, ఇస్సాకు, జానీ మేస్త్రి, రఫీ, రవి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా



ద్వారకుంట బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా వెంకటరామయ్య నామినేషన్ దాఖలు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ద్వారకుంట. డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో) :- బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి అభ్యర్థిగా కోదాడ మండలం ద్వారకుంట గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా రామయ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చెవుడా రామయ్య మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని. అనేక మౌలిక సమస్యలపై ఏర్పాటుకు పాటుబడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి వీరబాబు, పెట్టల శోభన్ బాబు, తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై పై అవగాహన సదస్సు



కోదాడ టౌన్ పీస్ పరిధి.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ ఎస్ ఐ. మల్లేష్ పట్టణంలో గల ఎస్సార్ ప్రైమ్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ. మల్లేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి అధ్వర్యంలో మహిళ రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థులు సమస్యలు ఉంటే అధ్యాపకుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సి బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. మహిళల, విద్యార్థులు రక్షణ చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని తెలిపినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు ఎస్సార్ ప్రైమ్ పాఠశాల ప్రిన్సిపాల్ పుల్లయ్య, షి టీమ్ కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయం లో ప్రత్యేక పూజలు



శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- డిసెంబర్ నెల,2 వ తేదీ , మార్గశిర మాసం 2 వ మంగళవారం. శ్రీ హనుమత్ వ్రతం శుభ దివసే , శుభ సమయే మన కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించడం జరగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని స్వామికి 5 ,9, 11 ,21, 41, 108, ఇలా సంఖ్యలో హనుమాన్ చాలీసా పారాయణం చేసారు. భక్తులు అందరికీ స్వామి వారి దివ్య అనుగ్రహంతో సంపూర్ణ ఆరోగ్యంగా, సుఖసంతోషాలు తో ఉండాలని కోరుకుంటూ శుభాశీస్సులు అందజేస్తూ,మీ శ్రేయోభిలాషి అర్చకులు చింతపట్నం రజనీ కాంత్ ఆచార్య. ఆ తర్వాత మధ్యాహ్నం ఆలయం కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు మరియు సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు నిర్వహించారు. భక్తులు వారి వారి శక్తి కొలది అన్నదాన ప్రసాదం కొరకు దాతలు గా ఎంతో కొంత అన్నప్రసాద కైంకర్యం ధన, వస్తు రూపేణ సహాయ సహకారాలు చేయడానికి ముందుకు వచ్చినారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాదారపు లక్ష్మయ్య, మరియు కమిటీ సభ్యులు బొబ్బా సమ్మిరెడ్డి. వీరభద్రం, కట్టెకోల చంద్రయ్య, సుశీల గోపయ్య, చలమయ్య శ్రీను, రోజా భవాని, లక్ష్మీ , లావణ్య,మంగమ్మ , పద్మ తదితరులు పాల్గొన్నారు. అందరికీ అన్నింటా విజయోస్తు లభించాలని అభయమిస్తూ ఆశీర్వదిస్తూ, జైశ్రీరామ్.

## అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో ):- టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కిరాజు రజనీకాంత్ మాలోవత్ చైతన్య నాయక్ లు రక్తదానం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజులలో కూడా రక్తదానం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతంగి సురేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గీతామృతం ఆధ్వర్యంలో ఘనంగా భగవద్గీత పారాయణం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- కోదాడ పట్టణంలోని స్థానిక కాశీనాదం ఫంక్షన్హాల్లో గీతామృతం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం 18 అధ్యాయాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోల్డ్ మెడల్ తీసుకున్న స్వాతి ఆశ,శిల్ప, మానస, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి వారిని ఘనంగా సన్మానించినట్టు వారు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించినందుకు గీతా అమృతం టీం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమం నిర్వహించడానికి కాశీనాదం ఫంక్షన్ హాల్ మేళ్లచెరవు కోటేశ్వరరావు చంద్రకళ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకులు పబ్బ గీతాదేవి, ఓరుగంటి రమాదేవి ,యాదరాణి, తుడుపునూరి మంజుల, వంకాయల స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేస్తా..



- మద్యం డబ్బు బిర్యానీలు అడగొద్దు ..
- గ్రామానికి సేవకునిగా నేనుంటా...
- నన్ను ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం..
- మీ నెంబర్ ముడి శ్రీను

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి డిండి డిసెంబర్ 2:- స్థానిక ఎన్నికల్లలో గ్రామ సర్పంచిగా నేను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను గ్రామా ప్రజలు యువకులు విద్యావంతులు నాపై నమ్మకంతో ఓటు వేస్తారని ఆశిస్తూ ఉన్నాను నేను గ్రామానికి సేవకునిగా నేనుంటా కానీ డబ్బు బీరు బిర్యానీలు అడగవద్దు గ్రామ నివాసిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను అని సంచలమైన వాస్తవాన్ని తెలియజేస్తున్నాడు చెరుకుపల్లి ముడి శ్రీను డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన శ్రీను గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముడి శ్రీను అనే వ్యక్తి తన ఉత్తేజాన్ని యువకులలో తీసుకొస్తున్నాడు గ్రామంలో సర్పంచ్ గా నామినేషన్ వేస్తాను గ్రామానికి నేను సేవకునిగా ఉంటా నన్ను ఆదరించి గెలిపిస్తే మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఇందుకు నన్ను వాడండి కానీ బీరు బిర్యానీ డబ్బులు అడగవద్దని వేడుకుంటున్నాడు గ్రామం అంతా తన వైపే చూస్తున్నారు అభివృద్ధి కోసం నిజాయితీతో పనిచేయడం నా దేహం అని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 100% రాజులేని పోరాటం చేస్తాను చెడు వ్యసనాలకు బానిసలు చేసే రాజకీయాలు నాకు దూరం అభివృద్ధి చేసేవాడే నాయకుడు ప్రజల పక్షాన నిలబడే వాడే ప్రజల నాయకుడు అలాంటి నాయకున్ని ఎన్నుకునే బాధ్యత ఓటర్లదే అని అన్నారు తన ప్రచారంలో యువత మహిళలు రైతులతో భేటీ అవుతూ గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుంటూ నడుస్తున్నారు ప్రజలకు చేరువ అవుతూ అభివృద్ధి పట్ల తన దృఢత్వాన్ని తెలియజేస్తున్నారు అలాగే ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మీ ఓటును అమ్ముకోవద్దు ఓటు అంటే బాధ్యత మీ ఓటును అమ్మితే భవిష్యత్తు అంధకారంలోకి నెట్టినట్టే సమాజం పట్ల అవగాహన అభ్యుదయ భావాలు ఉన్న నాయకుడిని గెలిపించాలని అభ్యర్థించారు.

## కాపుగల్లు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి, జనసేన పార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దొంతగాని అప్పారావు నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కాపుగల్లు. డిసెంబర్ 02 ( గురునాథం జిల్లా బ్యూరో)
సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలాలు మంగళవారం ఆసక్తికర మలుపు తీశాయి. బీఆర్ఎస్, బీజేపీ, జనసేన నాయకులు గ్రామస్థాయి రాజకీయాల్లో అరుదుగా కనిపించేలా ఏకతాటిపై నడిచారు. స్థానిక అభిప్రాయాలను కూడగట్టి, సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దొంతగాని అప్పారావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు సందర్భంగా మూడు పార్టీల గ్రామ స్థాయి నేతలు, అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీ సోదరీమణులతో భారీ ర్యాలీతో హాజరయ్యారు. ఈ ర్యాలీ తో వచ్చిన అప్పారావును ప్రజలు ప్రత్యేకంగా స్వాగతించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ, జనసేన పార్టీ, బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దొంతగాని అప్పారావు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, నీటి సమస్యల పరిష్కారం, రోడ్ల విస్తరణ, పేదల సంక్షేమం ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామంలో మూడు పార్టీల ఏకాభిప్రాయం నమోదు కావడంతో సర్పంచ్ ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారింది. గ్రామస్థులు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కనగాల నారాయణ, భద్రం రాజు కృష్ణ ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, శెట్టి కిరణ్ కుమార్, కాసాని గణేష్, తోడేటి ఉపేందర్రావు, గంటా శ్రీను, బాడిషా వెంకట్, జిల్లా నాగేశ్వరరావు, చెరుకుపల్లి వెంకటరత్నం, జిల్లా బోసు బాబు, కల్లిపి రవి, ఓర్స్ గోపి, మరియు తిరుపతి ల మరియు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరిమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ పోస్టర్ ఆవిష్కరించిన....

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ పోస్టర్ ఆవిష్కరించిన....
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.
- సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి డిజిపి ఆదేశాల మేరకు ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ పోస్టర్ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్. మాట్లాడుతూ,సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్ర పోలీస్ శాఖ ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమానికి శ్రీకారం చేశారు. ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్ ప్రోగ్రాం ఆరు వారాలు ఆరు విభిన్న థీమ్స్‌తో నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12, 2026 వరకు కొనసాగుతుందన్నారు.ప్రజలు ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 'గోల్డెన్ అవర్' లో ఫిర్యాదు చేయడం అత్యంత ముఖ్యమని ఆయన సూచించారు. "డిజిటల్ అరెస్ట్" అనే అంశం పోలీస్ శాఖలో లేదని, అలా పేర్కొంటూ వచ్చే కాల్స్ మోసపూరితమైనవని గుర్తించాలని చెప్పారు. అదేవిధంగా ఏఐ టూల్స్ ఉపయోగించి ఫోటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎటువంటి భయానికి లోనవకుండా వెంటనే సమీప పోలీసులనుసంప్రదించాలన్నారు. బ్యాంకులు ఓటీపీలు లేదా కేవైసీ కోసం ఫోన్ చేయవని, అలాంటి కాల్స్ కు స్పందించకూడదని ప్రజలకు తెలిపారు. ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌లు మొదట లాభం చూపి తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టించి మోసం చేస్తాయని,అటువంటి మోసపూరిత చర్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి,నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావ్ , జిల్లా సైబర్ క్రైమ్ టీం, పాలెం యూనివర్సిటీ ప్రిన్సిపల్ మరియు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త మందలించాడు అని భార్య ఆత్మహత్య...

### మాధవి చనిపోవడానికి కారణం భర్త అని బంధువుల ఆరోపణ....



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న భర్త గౌతమ్ భార్య మాధవి. నివాసం ఉంటున్నారు. భార్య భర్త మధ్యలో గొడవ రావడంతో ప్రస్థాపానికి గుర్రై ఉరేసుకుని చనిపోయిందని భర్త గౌతమ్ కానిస్టేబుల్ సమాచారం మేరకు స్థానిక ఎస్సై మాధవరెడ్డి. సంఘటన స్థలాన్ని సందర్శించి మిగతా వివరాలు సేకరించడంతోపాటు మృతి చెందిన మాధవికి ముగ్గురు పిల్లలు ఉన్నారు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉందని. మాధవి చనిపోవడానికి గల కారణాలు త్వరలోనే వెల్లడిస్తామని ఈ మరణానికి గల కారణాలు స్వీకరించిన ప్రకారం చట్టపరమైన చర్య తీసుకోవడం జరిగింది అని. ఎస్సై మాధవరెడ్డి స్థానిక రెండవ ఎస్ఐ రాజశేఖర్ మీడియాకు తెలిపారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com